ANDHRA JYOTHI 31-10-2015

# ఇంటర్వ్యూలో నెగ్గాలంటే

Positive Talk

**మీ గురించి చెప్పండి?**
**ఇక్కడ ఎందుకు పనిచేయాలనుకుంటున్నారు?**
**మా కంపెనీ గురించి మీకు ఏం తెలుసు?**
**మీ బలహీనతలేంటి?**
**ఐదేళ్ల తరువాత మీరు ఏ పొజిషన్‌లో ఉండాలనుకుంటున్నారు?**

ఇలాంటి ప్రశ్నలు ప్రతి ఇంటర్వ్యూలో ఎదురవుతుంటాయి. ఎందుకంటే చాలాసార్లు వీటికి సరియైన సమాధానం ఉండదు. మరి ఇంటర్వ్యూలను ఎదుర్కొనేదెలా? ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో విద్యార్థి ఉంటాడు. ఒక ఉద్యోగి మరింత ఉన్నత స్థానాన్ని కోరుకుంటాడు. లక్ష్యం ఏదైనా ఇంటర్వ్యూను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేయడం చాలా ముఖ్యం.



ఇంటర్వ్యూలను ఎలా ఫేస్ చేయాలో తెలుసుకోవడానికి మార్కెట్లో అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని చదవడం ద్వారా అవసరమైన టెక్నిక్స్‌ను నేర్చుకోవచ్చు. అయితే కొన్ని ముఖ్యమైన స్కిల్స్‌ను పెంచుకోవడం ద్వారా ఇంటర్వ్యూలో సులభంగా సక్సెస్ కావచ్చు. అవే ఎ.బి.సి.డి.ఇ.

**ఎ - ఆటిట్యూడ్ ఆఫ్ పాజిటివిటి :** పాజిటివ్ థింకింగ్ ఉండాలి. అంతా మంచే జరుగుతుందని అనుకుంటే మంచే జరుగుతుంది. 'వేర్ దేర్ ఈజ్ ఎ విల్, దేర్ ఈజ్ ఎ వే' అనే సామెత తెలుసు కదా. దాన్ని గుర్తుంచుకోవాలి. మీరు వెళ్లే మార్గంలో ఎన్నో అడ్డంకులుంటాయి. వాటన్నింటిని అధిగమిస్తేనే విజయం మీ సొంతమవుతుంది. పౌలో చెప్పినట్టుగా ఏదైనా కావాలని మీరు బలంగా కోరుకున్నట్లయితే అది మీకు దక్కడానికి ప్రపంచమంతా మీకు సహాయపడుతుంది. పుస్తకాలు చదవడం ద్వారా కూడా పాజిటివ్ థింకింగ్‌ను పెంచుకోవచ్చు. పాజిటివ్‌గా ఉంటే విజయం మిమ్మల్నే వరిస్తుంది.

**బి - బుకిష్ నో హౌ :** జ్ఞానం చాలా శక్తివంతమైంది. ఇంటర్వ్యూని విజయవంతంగా పూర్తి చేయాలంటే సబ్జెక్ట్ నాలెడ్జ్‌లో పర్‌ఫెక్ట్‌గా ఉండాలి. ఎలాంటి ప్రశ్నలు అడిగినా సమాధానం చెప్పగలిగేలా ప్రిపేర్ అవ్వాలి. ఇందుకోసం పుస్తకాలు చదవాలి. లైబ్రరీలకు వెళ్లాలి. ఎక్స్‌పర్ట్‌తో మాట్లాడాలి. మీరు ఏరంగంలో పనిచేయాలనుకుంటున్నారో ఆ రంగంపై అవగాహన పెంచుకోవాలి.

**సి - కాంపిటెన్సీస్ :** స్కిల్స్ పెంచుకోవడానికి టెక్నిక్స్ నేర్చుకోవాలి. కన్వర్జేషన్ స్మూత్‌గా సాగడానికి, ఎఫెక్టివ్‌గా వినడానికి, ఆత్మవిశ్వాసం పెంచుకోవడానికి స్కిల్స్ చాలా అవసరం. విద్యార్థులు ఇంటర్వ్యూను కాన్ఫిడెంట్‌గా ఎదుర్కోవాలంటే అవసరమైన ట్రెయినింగ్ తీసుకోవడం, టెక్నిక్స్ నేర్చుకోవడం మంచిది.

**డి - డ్రీమ్ :** ప్రతి ఒక్కరికి ఒక డ్రీమ్ ఉంటుంది. దాన్ని తెలుసుకోవడానికి ఇంటర్వ్యూలో ప్రయత్నిస్తారు. అందుకే ఐదేళ్ల తరువాత మీరు ఏ పొజిషన్‌లో ఉండాలనుకుంటున్నారని అడుగుతారు. గొప్ప గొప్ప పనులు పూర్తి చేయాలంటే కలలు కూడా కనాలి. ప్లానింగ్ ఒక్కటే సరిపోదు, నమ్మకం కూడా ఉండాలి.

**ఇ - ఎక్స్‌ప్రెస్ :** తెలిసిన విషయాన్ని సరియైన పద్ధతిలో చెప్పడం కూడా ముఖ్యమే. ఇంటర్వ్యూలో దీనికి చాలా ప్రాధాన్యం ఉంటుంది. కమ్యునికేషన్‌పైనే విజయం ఆధారపడి ఉంటుంది. నాకు తెలుసు కానీ, ఎలా చెప్పాలో తెలియలేదు అంటారు. అలాంటి వాటికి తావివ్వకూడదు. ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడే బాగా ఎక్స్‌ప్రెస్ చేయగలుగుతారు. మీరు ఏం చెప్పాలనుకుంటున్నారో దాన్ని సూటిగా చెప్పేందుకు అవసరమైన టెక్నిక్స్‌ను నేర్చుకోండి. అవకాశం మళ్లీమళ్లీ రాదు. వచ్చిన అవకాశాన్ని వదులుకోవడం సరికాదు. వీటిని ఫాలో అయిపోండి. ఇంటర్వ్యూలో విజేతలు కండి.



**రేవతి తురగా**
ఇన్‌స్పిరేషనల్ స్పీకర్